# ఎల్‌నినో ప్రభావం: రబీ సాగుపై రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/నేరడిగొండ:** ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన 32 శాతం లోటు వర్షపాతం, ముంచుకొస్తున్న ఎల్‌నినో ప్రభావంతో రబీ పంటల సాగుపై రైతన్నలు తీవ్ర సందిగ్ధంలో పడ్డారు. జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదు కావడం, భూగర్భ జలాలు పడిపోతుండటంతో నీటి కొరత తీవ్రమవుతోందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బోర్రన్న ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 04 అక్టోబరు, 2026 | పేజీలు : 08


### సైన్స్ 'ప్రయోగం' ఆవిరి..
# బడుల్లో ల్యాబ్‌ల పరిస్థితి ఘోరం!

**నిధుల లేమితో తుప్పుపడుతున్న పరికరాలు..**
**మరుగున పడుతున్న విద్యార్థుల భవిష్యత్తు**



**ప్రజాపక్షం/నిర్మల్ :** శాస్త్ర సాంకేతిక రంగాలు నిత్యం కొత్తపుంతలు తొక్కుతున్న వర్తమాన కాలంలో, రేపటి తరం శాస్త్రవేత్తలను తయారు చే యాల్సిన పాఠశాలల్లో సైన్స్ బోధన తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. దేశవిదేశాల్లో మన శాస్త్రవేత్తలు సరికొత్త ఆవిష్కరణలతో అద్భుతాలు సృష్టి స్తూ విశేష గుర్తింపు తెచ్చుకుంటున్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం సైన్స్ ప్రయోగశాలలు నిర్వీర్యమైపోతున్నాయి. ఉ మ్మడి ఆదిలాబాద్ పరిధిలోని నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ బడుల్లో ల్యా బ్‌ల నిర్వహణ పూర్తిగా మూలనపడింది. ప్రయోగాల కోసం ఉపయోగించే విలువైన పరికరాలు, కెమికల్స్ వాడకానికి నోచుకోక దుమ్ము పట్టిపోతుండగా, నిధుల లేమికారణంగాఈల్యాబ్‌లన్నీ నిరుపయోగంగామా రాయి.

**ఆగిపోయిన నిధులు.. మూలనపడ్డ ప్రయోగాత్మక విద్య :** ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ మెటీరియల్స్, రసాయనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రతి ఏటా రూ.50 వేల నుండి రూ. లక్ష వరకు ప్రత్యేక నిధులను కేటాయించేది. అయితే కాలక్రమేణా నిధుల మంజూరును సర్కారు పూర్తిగా విస్మరించడంతో పాఠశాలల్లో ప్రయోగాలకు తిలోదకాలు ఇచ్చినట్లయింది.పాఠశాలల్లో సైన్స్ బోధనను ప్రో త్సహించేందుకు నిర్వహించే ఇన్‌స్పైర్ వేదుకలు, సైన్స్ ఎగ్జిబిషన్లకు కూడా అరకొర నిధులే కేటాయిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కరువైన సైన్స్ సెంటర్లు.. తక్షణ చర్యలు అవసరం :** నిర్మల్ జిల్లాల్లో గ్రామీణ విద్యార్థులకు ప్రయోగాలను చేరువ చేసేందుకు సైన్స్ సెంటర్లు లేదా సైన్స్ మ్యూజియంలు కూడా అందుబాటులో లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతిబంధకంగా మారింది. బాసర జ్ఞాన సరస్వతి ఆలయం, కొయ్య బొమ్మల హస్తకళల వంటి చారిత్రక ప్రాశస్త్యం కలిగి న నిర్మల్ జిల్లా ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు ప దును పెట్టాలంటే ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరం. గ్రామీణ ప్రా ంతాల్లో ఉండే పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు సైన్స్ విద్యను దూ రం చేయడం వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే అవుతుంది. ప్ర యోగాల ద్వారా లభించే జ్ఞానమే విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీ ర్చిదిద్దుతుంది. కానీ ప్రస్తుత నిధుల లేమి వల్ల పాఠశాలల ల్యాబ్‌లు ని రూపయోగమై సైన్స్ విద్య ప్రాధాన్యం కోల్పోతోంది.ఇప్పటికైనా ప్ర భుత్వం తక్షణమే స్పందించి పాఠశాలల్లో నిరుపయోగంగా మారిన ప్ర యోగశాలలను పునరుద్ధరించాలని,ప్రత్యేక నిధులు కేటాయించి మౌ లిక వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా 'గ్రీన్ కరీంనగర్'

**పచ్చదనం.. పరిశుభ్రత.. పర్యావరణ పరిరక్షణలో**
**ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం: కలెక్టర్ చిత్రా మిశ్రా**

**ప్రజాపక్షం/కరీంనగర్:** పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ట్రాన్స్‌జెండర్ల ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ట్రాన్స్‌జెండర్లు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు నేతృత్వంలో, జిల్లా అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందిన ట్రాన్స్‌జెండర్లకు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లలో చాలామంది విద్యావంతులు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగినవారు ఉన్నారని తెలిపారు. తమ ప్రతిభకు తగిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు.

**'గ్రీన్ కరీంనగర్'కు శాఖల సహకారం**

ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం మంచి పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ట్రాన్స్‌జెండర్లు వాలంటీర్లుగా పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, అటవీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అందుబాటులోకి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు, ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షురాలు ఆశ, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధులు సింధు, రోహిణ, వైష్ణవి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకు ...

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**మహాత్మా జ్యోతిభాపూలే విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసి ల్ల మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిభా పూలే విద్యాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ రూంలో బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి నాణ్యత గడువు తేదీని త నిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. నె లలో నాలుగు సార్లు చికెన్ రెండు సార్లు మటన్ ప్ర తిరోజు గుడ్డు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నా రు. ఆర్ఒప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యా న్ని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ముం దుకు వెళ్లాలని అన్నారు. రెసిడెన్సియల్ విద్యాలయాల్లో ప్రవేశానికి చాలామంది పోటీ పడుతారని మంచి అవకాశం వచ్చిందని వినియోగించుకోవాల ని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజ నం అందిస్తున్నామని దీనిని పరిశీలించేందుకు ప్ర తి రెసిడెన్సియల్ విద్యాలయాల్లో తనిఖీ కోసం ఒ క మండల స్థాయి అధికారులను కేటాయించామ ని వివరించారు. విలువైన సమయాన్ని వృధా చే యవద్దని సూచించారు. విద్యార్థులు రోజు ఆట లు ఆడాలని సంగీతం, డాన్స్ నచ్చిన విభాగంలో ఉండాలని సూచించారు. మంచిగా చదువుకొని తమ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలవడంతోపాటు విద్యార్థులు వివిధ వృత్తులు, ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

# అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోవద్దు

**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి: రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి**




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అర్హులైన ఏ ఒక్క ఓటరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నారు.మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటు హక్కు పునాది వంటిదన్నారు. ఓటు హక్కు దుర్వినియోగాన్ని అరికట్టడం ఎంత ముఖ్యమో.. అర్హులైన ఒక్క ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడటం అంతే ముఖ్యమని స్పష్టం చేశారు.జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న కలెక్టర్, అధికారులు, సహకరిస్తున్న రాజకీయ పార్టీల ప్రతినిధులను అభినందించారు. మిగిలి ఉన్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓలు తప్పనిసరిగా ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లకు సంబంధించిన కారణాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అధికారులంతా మరింత బాధ్యతతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను

తరువాయి 2 లో...

# అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శంకుస్థాపనలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రం లో కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మా పాలకవర్గం కృషి చేస్తుందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా శనివారం మేయర్ కొలగాని శ్రీనివాస్ 3, 11, 29వ డివిజన్లలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొదటగా 11వ డివిజన్ కట్టరాంపూర్‌లో స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సయ్యతో కలిసి శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) కు చెందిన 3 లక్షల నిధులతో సిసిరోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మరో వైపు 3వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రాంతంలో గల మాణిక్యేశ్వరీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ సాదినేణి లావణ్య మునీంధర్ తో కలిసి నగరపాలక సంస్థకు చెందిన 24.30 లక్షల సాధారణ నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 29వ డివిజన్ పరిధి లోని కిసాన్ నగర్, మింగని వాడ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సోమిడి వేణులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ యూఐడీఎఫ్ కు చెందిన 70 లక్షల నిధులతో రెండు చోట్ల సిసి రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేశారు. అనంతరం 28, 29వ డివిజన్లకు సంబంధించి ప్రజల మంచి నీటి సరఫరాకు హనుమాన్ దేవాలయం వద్ద 15వ ఆర్థిక సంఘం కు చెందిన 56.00 లక్షలతో మంచి నీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాకారంతో నగరపాలక సంస్థ 66 డివిజన్ల అభివృద్ధి కోసం అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో చేర్చి 840 కోట్ల తీస్కరావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంకు సంబంధించిన ప్రాజెక్టుల అభివృద్ధి పనులను కూడ ప్రారంభం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రధానంగా విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టామని... ప్రాధాన్యత క్రమంలో దశల వారిగా అభివృద్ధి పనులు పూర్తి చేసి.. కరీంనగర్ నగరాన్ని ఒక సుంధర నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బందిస్థానికడివిజన్లప్రజలు పాల్గొన్నారు.

# యాసంగిలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

## అదనపు కలెక్టర్ డా.అశ్విని తానాజీ



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** యాసంగిలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ అన్నారు. శనివారం కొత్తపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. యాసంగిలో ఎలినినో ప్రభావం ఉంటుందని రైతులు వరి పంటకు బదులు ఆరుతడి పంటలైన కూరగాయలు, నువ్వులు, వేరుశనగ, మినుములు, పొద్దు తిరుగుడు, శనగ ఇతర పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట వేసుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీనీ వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.ఛత్రునాయక్, ఎడిఏ కె.రణధీర్, టిఆర్వీకే శాస్త్రవేత్త డా.పి.మధుకర్ రావు, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి కె.సంతోష్ కుమార్, హెచ్‌ఓ స్వాతి, ఎఇఒ ఫాజిల్ రైతులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఉద్యమం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణే ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి తెలిపారు. శనివారం మెట్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసివేతతో చెరుకు రైతులు, కార్మిక కుటుంబాలు నష్టపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించకుంటే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.

# అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందని కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.మిగిలి ఉన్న డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయిందన్నారు. మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి జాబితా నుంచి తొలగించినట్లు కలెక్టర్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా చర్యలు చేపట్టామని చెప్పారు. సమీక్ష అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి, కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి నిర్మల్ పట్టణంలోని కస్బా, నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై స్థానిక బీఎల్ఓలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాల పరిశీలన, ఫారాల పరిష్కారం తదితర అంశాలను పరిశీలించారు. ప్రక్రియ కొనసాగుతున్న తీరుపై పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, భైంసా,ఉట్నూర్ సబ్ కలెక్టర్లు అజ్మీరా సంకేత్ కుమార్,ప్రణయ్ కుమార్,ఆర్డీవో దేవీదాస్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ఎస్ఆర్ఆర్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్ర తిభ కనబరిచి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్‌లో ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ ంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కళాశాలకు చె ందిన బిఎస్‌సి మొదటి సంవత్సరం విద్యార్థిని ఎన్.శాలిని వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం సాధించి రూ.6 వేల నగదు బహుమతిని రా ష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులమీదుగా అందుకున్నారు. జి.త్రిలోచన్ వక్తృత్వ పోటీలో కన్సొలేషన్ బహుమతిని అందుకున్నాడు. విద్యార్థుల ఈ విజయాల పట్ల కశాళాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఇ.మనోహర్, వైస్ ప్రిన్సిపాళ్లు పి.నితిన్, టి.రాజయ్య, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# మండల అధ్యక్షుడిగా వంశీధర్ రెడ్డి

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ మండలం పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గ సమావేశాన్ని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ మేరకు కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా కొత్త దామరాజ్ పల్లి పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా గోరుమంతుల మురళి, ఉపాధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా అశోక్ ,కోశాధికారిగా హరీష్‌లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ధ్యాన శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్



**ప్రజాపక్షం/ధర్మపురి :** పట్టణంలో నిర్వహించనున్న ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చే సుకోవాలని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సం గనభట్ల దినేష్ సూచించారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యం లో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు ధర్మపురి క్షేత్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.సంబందిత కార్యక్రమానికి సంబంధి ంచిన కరపత్రాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో జగిత్యాల రోటరీ క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ మం చాల కృష్ణ, స్థానిక నాయకులతో కలిసి దినేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన సా ధన ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో ఉచిత ధ్యాన శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తోందన్నారు.ధర్మపురిలో మూడు రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మ ణ్, జక్కు రవీందర్, వైద్యులు ఇందారపు రామకృష్ణ, వైశ్య సంఘం మండల అధ్యక్షుడు సాయిని శ్రీనివాస్,ఉపాధ్యాయులు కాసర్ల వెంకటరమణ,హార్ట్‌ఫుల్‌నెస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గంగులను కలిసిన ట్రాన్స్ కో ఎస్ఇ



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఇ)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ రెడ్డి.. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఇగా బాధ్యతలు చేపట్టిన విజేందర్ రెడ్డికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు. మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, పలువురు విధ్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేత యత్నాలను అడ్డుకున్న కాలనీవాసులు!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక గోదావరిఖని పట్టణంలోని 57వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో శనివారం 30 అడుగుల రోడ్డు వెడల్పు పేరిటా అనుమతులున్న ఇంటిని కూల్చేందుకు నంబర్ ప్లేట్ లేని జేసీబీలతో మున్సిపల్ అధికారులు ప్రయత్నించారని స్థానికులు ఆరోపించారు. కూల్చివేత ఉత్తర్వులు, రోడ్డు టెండర్ పత్రాలు చూపాలని ప్రశ్నించగా అధికారులు ఏలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. చివరకు పత్రాలు చూపించలేక వెనుదిరిగారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పేదల ఇళ్లు కూల్చడమే అభివృద్ధా అంటూ దీనికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని బాధితులు, కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం 6న బహిరంగ సభ

## బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు విమర్శించారు.ప్రభుత్వం ఒక్క ఉత్తరం రాస్తే కేంద్ర ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉందని,ఆ దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా అని ఆయన సవాల్ విసిరారు.ఈ నెల 6 న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రైతులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గుటేటి కాపు సంఘ భవనంలో శనివారం నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అనూప్ రావుతో కలిసి పాల్గొని మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని, అనంతరం కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సమయంలో అదే అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లు గడిచినా ఫ్యాక్టరీ పునరుద్ధరణపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు .సైకిల్ యాత్రకు బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని కోరారు.రైతుల సంక్షేమం, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం 6న నిర్వహించే బహిరంగ సభలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ పాల్గొంటారని, ఈ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,డాక్టర్ అనూప్ రావు కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తీగల శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల ప్రభారీ రాపల్లి సురేష్, బీజేవైఎం ఐటీ సెల్ కన్వీనర్ పుస్తెం మహేంధర్, పుస్తెం రాజారెడ్డి, గుండేటి సతీష్,ముద్దం నరసింహ,ఎల్ది దయాకర్,గజం మహేంధర్,బొమ్మేన వెంకటేష్, సందీప్,వినోద్‌తో పాటు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలలో అల్లిపూర్ విద్యార్థులకు మెడల్స్




**ప్రజాపక్షం /రాయికల్ :** జగిత్యాల జిల్లా కోరుట్ల లో ఈ నెల 2 వ తేదీన జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలోఅండర్ 12 విభాగంలో 300 మీటర్ల పరుగు పందెం లో అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న బి.అనన్య సిల్వర్ మెడల్,అండర్ 16 విభాగంలో పి. జశ్వంత్ లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్, పి ఈ టీ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు.ఈ సందర్బంగా మెడల్ సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి,ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు.

# పాత రసీదుతో అక్రమ ఇసుక రవాణా.. లారీ పట్టివేత

## అక్రమంగా ఇసుక రవాణా కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ ఉమా సాగర్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం శనివారం పోలాస గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో జగిత్యాల రూరల్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీని పోలీసులు ఆపి తనిఖీ చేయగా,ఇసుక రవాణాకు సంబంధించి డ్రైవర్ వద్ద చెల్లుబాటయ్యే ప్రస్తుత ప్రభుత్వ రసీదు,అనుమతి పత్రాలు లేనట్లు గుర్తించారు. విచారణలో లారీ డ్రైవర్ పొనుగంటి రాజశేఖర్ (30), మంచిర్యాల జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. డ్రైవర్‌ను విచారించగా గతంలో ఉపయోగించిన పాత ప్రభుత్వ రసీదును తిరిగి ఉపయోగిస్తూ ఇసుకను రవాణా చేస్తున్నట్లు వెల్లడైనట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. దీంతో లారీ డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో జారీ చేసిన రసీదులను తిరిగి ఉపయోగించడం, చెల్లుబాటు అయ్యే కొత్త ప్రభుత్వ రసీదు లేకుండా ఇసుకను తరలించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.ఇసుక రవాణాదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ రసీదు,అనుమతులు ఉన్నప్పుడే ఇసుకను రవాణా చేయాలని వారు సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

# కల్లు గీతాకార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం పరిధిలోని కండ్లపెల్లి గ్రామంలోని గీతా కార్మికులకు ఎక్సైజ్ శాఖ, బిసి సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు కిట్ల వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించి,శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి చాలా మంది గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రమాదాల నివారణకు, కార్మికుల ప్రాణ రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బందితో పాటు ట్రైనర్లు అంజి గౌడ్,పోనం వెంకటేష్ గౌడ్,ఈలందు అంజిబాబు, అశోక్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే గౌడ సంఘం అధ్యక్షుడు గంగదరి శంకర్ గౌడ్,పర్వతం శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ ఎనగంటి రమేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గంగదరి పూర్ణచందర్ గౌడ్,గంగదరి సతీష్ గౌడ్,పర్వతం లచ్చన్న గౌడ్, పర్వతం సత్యానారాయణ గౌడ్,పోతుగంటి వెంకటేష్ గౌడ్,గంగదరి మల్లయ్య గౌడ్, సంతోష్ గౌడ్,ఇతర నాయకులు,గౌడ సంఘం సభ్యులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వకుంటే 'బల్దియా'కు నోటీసులు!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని అక్రమ నిర్మాణాలపై ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ వేసిన ఆర్‌టిఐ అప్పీల్‌పై శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సమాచార కమిషన్‌లో విచారణ జరిగింది. సమాచారం ఇవ్వడంలో కార్పొరేషన్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దినేష్ వాదించగా, దీనిపై కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మద్దెల దినేష్ డిసెంబర్ 25న సమాచారాన్ని కోరితే 30 రోజుల్లో ఇవ్వాలని తెలియదా? అని అధికారులను నిలదీసిన కమిషన్, మరో 15 రోజుల్లో సమాచారం ఇవ్వకుంటే మున్సిపల్ కార్యాలయ పిఐఒలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, భారీ జరిమానాలు తప్పవని కమిషన్ హెచ్చరించినట్లు దినేష్ తెలిపారు.

# ఆర్‌టిసి గుర్తింపు ఎన్నికలలో జెఎసి కూటమిని గెలిపించాలి




**ప్రజాపక్షం/కోరుట్ల :** ఈనెల 9న ఆర్‌టిసిసంస్థలో జరిగే ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్,టిఎంయు,ఎన్ ఎం యు, యూనియన్ల జేఏసీ కూటమిని గెలిపించుటకు బస్సు గుర్తు,నిచ్చెన గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.శనివారం రోజున కోరుట్ల బస్సు డిపో మెట్పల్లి బస్ డిపో గేటు ముందు జెఎసి కూటమినేతలు పాల్గొని మాట్లాడుతూ ఈ యు ,టీఎంయూ , ఎన్ఎంయు జెఎసి కూటమిగా ఏర్పడి గుర్తింపు ఎన్నికలలో బస్సు గుర్తుకు మరియు నిచ్చెన గుర్తుకు అధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం గావించారు.ఆర్‌టిసిఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని పని భద్రత కల్పించాలని ఆర్‌టిసికి చెందిన ఖాళీ స్థలాలలో నిరుపేద ఉద్యోగులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని తదితర సమస్యలతో పోటీ చేస్తున్నామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న తెలిపారు.ఈ ప్రచారంలో ఎఐటియుసిఅనుబంధ డిపో కార్యదర్శిలతో పాటు జిల్లా నేతలు ఏసమని గణేష్,సుతారి రాములు,ఉస్మాన్,ఎన్నం రాధా ,డిపో డ్రైవర్లు,మెకానికులు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది,ఆఫీస్ సిబ్బంది గౌసు బాయ్,రాయనరసన్న, చొప్పరి మహేందర్, కోటేష్ ,శోభారాణి అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినికి వాలీబాల్‌లో సిల్వర్ మెడల్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఇటీవల సుల్తానాబాద్ లొ నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి కీ చెందిన కే. గౌతమ్ ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ పొందాడు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్,గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి గౌతమ్‌ను అభినందించి, అతని విజయాన్ని ప్రశంసించారు.ప్రిన్సిపాల్ విజయేందర్ పి ఈ టి మహేందర్ గౌతమ్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

## పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** వన్యప్రాణుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ కుమార్ అన్నారు.శనివారం రోజున పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రేంజ్, మంథని రేంజ్ సిబ్బంది పెద్దపల్లి పోలీస్‌తో కలిసి సంయుక్తంగా పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించి వేటకు ఉపయోగించు వలలు క్లచ్ వైర్లు జాలీలు ఉచ్చులు కత్తులు ఇనుప కేజులు నైలాన్ తాళ్ళు, బైండింగ్ వైర్ లు సీజ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎవరైనా అక్రమంగా అడవిలో వన్యప్రాణులను వేటాడితే వేటాడిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ హెచ్చరించారు.అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు ఎం వినయ్ నాయక్ అటవీ క్షేత్ర అధికారి మంథని డిప్యూటీ రేంజ్ అధికారులు పి దేవదాస్ ఎన్ రమేష్ జే తిరుపతి జి కొమురయ్య, సెక్షన్ అధికారులు ఎస్డి రహమతుల్లా ఎం నరసయ్య హెచ్ మంగీలాల్ , ఎండి అమిరుద్దీన్ ,రవి, ముదస్సర్ షా,బీట్ అధికారులు జి.రామ్మూర్తి ఎస్ మె గరాజ్, పవన్,ప్రదీప్, తిరుపతి,మాధురి,రంజి త,శ్రీకాం త్ ,అక్తర్ పాషా ,రామ్ సింగ్ పాల్గొన్నారు.

# రూ.2.50 లక్షల ఎల్‌ఒసి మంజూరు

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని ఏడుమోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈరవేణి రాజమల్లు సతీమణి లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ వెంటనే రూ. 2.50 లక్షల విలువైన ఎల్‌ఒసిని మంజూరి చేశారు. మంజూరి అయినా ఎల్‌ఒసి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఏడుమోటలపల్లి సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, సర్పంచులు సంధి రాజమణి మల్లారెడ్డి, బండారి మణెమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అజ్మీర రజిత కుమార్ నాయక్, పెంజర్ల మహేష్, సిలివేరి శ్రీనివాస్, సలేందుల రవి,వీర వేణి రమేష్,మ్యాక అనంతరెడ్డి, ఓరుగల కొమురయ్య,ఉమ్మెత్తల పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత



**ప్రజాపక్షం/కరీంనగర్:** మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్వయంశక్తితో ఆర్థికంగా ఎదుగుతూ, పది మందికి ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. స్థానిక ఉత్పత్తులకు ప్రజలు అండగా నిలవాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో ఏకాం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ఆయన శనివారం ఘనంగా ప్రారంభించారు. బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు.ప్రదర్శన ప్రారంభం అనంతరం అతిథులు వివిధ స్టాళ్లను కలయతిరిగి పరిశీలించారు. ముస్మున్ సేన్, రోజా, విశాల్ మరియు మిత్రబృందంతో పాటు పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు తమ నైపుణ్యంతో రూపొందించిన వస్తువులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎగ్జిబిషన్‌ను సందర్శించడమే కాకుండా, సోషల్ మీడియా ద్వారా ఈ ఉత్పత్తులను మరింత మందికి పరిచయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ రెండు రోజుల (శనివారం, ఆదివారం) ప్రదర్శనకు ప్రజల నుంచి లభించే ప్రోత్సాహాన్ని బట్టి భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, బీఆర్ఎస్ నాయకులు గంగాధర చందు, నారదాసు వసంత రావు, మిడిదొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ అఫ్రోజ్, శ్రావణ్ పాల్గొన్నారు.

# 'కళ్యాణలక్ష్మి' ప్రదాత కెసిఆర్!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళల ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మూల విజయారెడ్డి, సీనియర్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఆముల నారాయణ, సత్యవతి, పద్మ, నాయకులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్న సిఐ వీరా ప్రసాద్

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ హాజరై మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు ఈ కబడ్డీ సమరంలో పాల్గొంటున్నారు. మైదానంలో పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు.

# శిశు గృహ పిల్లల దత్తత ఉత్తర్వులు అందించిన కలెక్టర్

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** శిశు గృహ నుంచి దత్తత ఇచ్చిన ముగ్గురు పిల్లల దత్తత ఉత్తర్వులను బెంగళూర్, తమిళనాడు, గోదావరిఖనికి చెందిన ముగ్గురు దంపతులకు శనివారం కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన విధానంలో దత్తత తీసుకోవాలని సూచించారు. దత్తత తీసుకోవాలనుకునేవారు పూర్తి సమాచారం కోసం జిల్లా పరిషత్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ ఫర్వీన్, శిశు గృహ ఇంఛార్జ్ అపూర్వ, తిరుపతి, మునిగంటి రాజ్ కుమార్, సాదినేని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సోలార్'తో ప్రతీ ఇంటికి ఉచిత విద్యుత్తు, ఆదాయం!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రతి ఇంటిపై సోలార్ పలకలు అమర్చుకుని ఉచిత విద్యుత్తు పొందడంతోపాటు ఎన్‌పిడిసిఎల్‌కు విక్రయించి ఆదాయం పొందాలని రామగుండం నగర మేయర్ మహంకాళిస్వామి అన్నారు. శనివారం గోదావరిఖని శారదానగర్ ఇఆర్‌ఓ కార్యాలయంలోపిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ఎన్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోలార్‌పై ప్రభుత్వం రూ.78 వేల వరకు సబ్సిడీ ఇస్తోందని, మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణ సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, కాంగ్రెస్ నాయకులు ఎండి.వాజీద్ ఖాన్, డిఇ ప్రభాకర్, ఎడీఈలు గుండు శ్రీనివాస్, ఇ.రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి జిల్లా త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి త్రోబాల్ సెలక్షన్ ట్రయల్స్‌లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు తాజ్ బాబా, ఫైజాన్ అద్భుత ప్రతిభ కనబరిచితెలంగాణ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకుఎంపికయ్యారు.సబ్‌జూనియర్ విభాగంలో ఎంపికైన వీరు నేడు హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్‌లో గల అనురాగ్ యూనివర్సిటీలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు.

## ప్రభుత్వ బడిలో అల్పాహారం!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకాన్ని గోదావరిఖని సప్తగిరి కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ జంగాపల్లి రమాదేవి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని హాజరు శాతాన్ని పెంచుకోవాలని ఆమె సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ శోభ, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శివాని,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం నగరపాలక 50వ డివిజన్ గోదావరిఖని మార్కండేయకాలనీ రెయిన్‌బో స్కూల్ సమీపాన వినాయక మండపం వద్ద శనివారం ప్రారంభించారు. కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ మహిళలకు చీరలు పంపిణి చేశారు. డివిజన్‌లో బ్లాకుల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత తేదీన రేషన్‌కార్డు ఉన్న ప్రతి మహిళకు పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే బిజెపి ధ్యేయం

### క్షేత్రస్థాయి పరిశీలనలో హరిదాసు



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలో జరుగుతున్న సర్ ప్రోగ్రామ్ ప్రక్రియను శనివారం బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ సర్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ హరిదాసు విచ్చేసి, పట్టణంలోని పలు వార్డుల బిఎల్‌ఏ లతో సమావేశమై పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, స్టేట్ ఇన్‌ఛార్జ్ హరిదాసు మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి ఒక్క అర్హులైన భారతీయుడికి ఓటు హక్కు కల్పించాలనేదే తమ పార్టీ ఆశయమని తెలిపారు. పక్క దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారుల ఓట్లను, అలాగే రెండు చోట్ల నమోదైన ద్వంద్వ ఓట్లను తొలగించడానికే ఈ సర్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, కొత్తగా ఓటు హక్కు దరఖాస్తు చేసుకునే వారు మరియు నోటీసులు వచ్చిన వారు 13 రకాల గుర్తింపు కార్డులతో మున్సిపల్ కమిషనర్ లేదా తహశీల్దార్ ఎదుట వివరణ ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణ శాఖ తరపున హరిదాసును స్వామివారి ప్రసాదం, కండువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, వివేక్ రెడ్డి, జవ్వాజి శేఖర్, కోల మారుతి, మల్లేశం యాదవ్, సాయి మోక్షిత్, హరీష్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ం కేశనపల్లి గ్రామంలోని కోర్లకుంట చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణ పనులకు శనివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు లు, ముత్తారం మండల మాజీ జెడ్‌పిటిసి చొప్పరి సదానం దం,గ్రామ సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్,ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య తదితరులు పాల్గొని పనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రా ంతాల అభివృద్ధికి, ప్రజల సౌ కర్యార్థం మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. బతుకమ్మ ఘాట్ మెట్ల నిర్మాణం పూర్తయితే మహిళలకు,గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యవంతం గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెం బర్లు గూట్ల శంకర్, గూట్ల ఓంకార్, కలవచర్ల మల్ల య్య,పెరుక సమ్మక్క ఎల్లయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'రామన్నపేట' పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

### నెల రోజులైనా స్పందించని కలెక్టర్.. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల ఆందోళన

**ప్రజా పక్షం/ చందుర్తి :** చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ స్థానాలను వెంటనే భర్తీ చేయాలని మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఏడో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో మొత్తం నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, అందులో ఇద్దరు ఉపాధ్యాయులను మండల విద్యాధికారులు వేరే పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించారని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల చదువు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై నెల రోజుల కిందటే జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, డిప్యూటేషన్‌పై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులను తిరిగి రామన్నపేట పాఠశాలలోనే నియమించాలని.. లేనిపక్షంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆనంద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు కన్నం ఆదిలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ బానోజి వేణు, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, పాఠశాల మాజీ ఎస్ఎమ్‌సి చైర్మన్ ముదిగంపల్లి బాబు, వార్డు సభ్యులు పోతరాజు సునీత, దుమ్ము అరుణ, ముదిగంపల్లి అరుణ, కోరుట్ల స్వామి, అనుపాటి హరిత, జీడి నాగమణి, వేల్పుల రాజు, మెరుగు సుశీల, బత్తుల లత తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 నిర్వహణ



**ప్రజాపక్షం/రామగిరి :** కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలోని అన్ని ఏరియాలలో అక్టోబర్ 02 నుండి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా అర్జీ త్రీ, ఎపిఎ జి.ఎం కార్యలయం నందు శనివారం నిర్వహించిన కార్యమానికి రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిజ్ఞ చేసి, కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ శుభ్రపరచవలసిన కార్యాలయాలు,వాటి సుందరీకరణ,చెత్తను గుర్తించి పడవేయడం,సరియైన పద్దతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగుతుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు, తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్,అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళీకృష్ణ, ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.లక్ష్మి నారాయణ,పర్యావరణ అధికారి ప్రశాంత్ జీవన్, విభాగధిపతులు ఎస్.రవి కుమార్, యండి.ఆసిఫ్ యాసిన్, ఆర్.రాజేశ్వరి, కె.శ్రీహర్ష, యండి.ఆసిఫ్, తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రామ్...




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా పిఎంశ్రీ ఎంపిపిఎస్ వీర్నపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సిరిసిల్ల కేంద్రీయ విద్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు కేంద్రీయ విద్యాలయంలోని ఆధునిక విద్యా వసతులను,బోధనా పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యాధునిక డిజిటల్ బోధనా విధానాలు, సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్‌లలోని సౌకర్యాలు, గ్రంథాలయంలోని పుస్తకాలు, ఆర్ట్ రూమ్‌లోని సృజనాత్మక పనులను, ఆటస్థలం, క్రీడా పరికరాలను విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు. కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు తమ పాఠశాలలో అమలు చేస్తున్న వినూత్న బోధనా పద్ధతులను వివరించారు. రెండు పాఠశాలల విద్యార్థులు పరస్పరం పరిచయాలు చేసుకుని విద్యా, సాంస్కృతిక అంశాలపై అనుభాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ కౌశలేంద్ర ప్రతాప్ సింగ్, వీర్నపల్లి పాఠశాల ప్రధానోపాద్యాయులు డి. రజిత, ఉపాధ్యాయులు

## అంతర్గాం ఎస్.ఐ.గా ఉదయ్ కిరణ్



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్.ఐ.గా టి.ఉదయ్ కిరణ్ బాధ్యతలు చేపట్టారు. పోలీసు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని నూతన ఎస్.ఐ. తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు ప్రజలకు సత్వర సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల సమన్వయంతో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

## రామగుండం విద్యార్థులకు అల్పాహారం పథకం



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహా రం పథకాన్ని శనివారం ప్రారంభించారు. 28వ డివిజన్ కార్పొరేటర్ దారంగుల కుమార్, 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఫా తిమా సలీం బేగ్‌లు పాల్గొని విద్యార్థులకు అల్పాహారం వడ్డించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు మానసికం గా, శారీరకంగా ధృఢంగా ఉండాలని, ప్రభుత్వం నాణ్యమైన అ ల్పాహారం అందిస్తోందన్నారు. పాఠశాలకు, విద్యార్థులకు ఏ స మస్య వచ్చిన తమ దృష్టికి తేవాలని, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దృ ష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఒబిసి సెల్ పదవులకు దరఖాస్తులు



**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసి సి) కార్యాలయంలో కాంగ్రెస్ ఒబిసి సెల్ వివిధ స్థాయి కమిటీల నియామకానికి ధరఖాస్తులు స్వీకరించారు. జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలు, నగర, మండల, గ్రామ, డివిజన్ స్థాయి అధ్యక్ష పదవులతోపాటు రాష్ట్ర కమిటీ పదవులను ఆశిస్తున్న ఆశావాహుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసిసెల్ పరిశీలకులుగా నియమితులైన చెట్కూరి కమలాకర్ యాదవ్, బొడ్డు రాకేశ్ హాజరయ్యారు. జిల్లా పరిధిలోని కరీంనగర్, హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పరిశీలకులకు తమ దరఖాస్తులను అందజేశారు. జిల్లా కాంగ్రెస్ ఒబిసి సెల్ అధ్యక్ష పదవి దాదాపు 20 మంది ఆశావాహులు పోటీ పడుతూ ధరఖాస్తులు సమర్పించినట్లు వారు వెల్లడించారు.

## వన్యప్రాణి వారోత్సవాలు చిత్రలేఖన పోటీ



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రం లోని జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ఫారెస్ట్ అధికారు లు విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, అడ వుల పరిరక్షణ పర్యావరణ సమతుల్యత ప్రా ముఖ్యతపై అవగాహన కల్పించారు.వన్యప్రా ణులను కాపాడుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అని విద్యార్థులే భవిష్యత్తు పర్యావరణ పరిరక్ష కులుగా నిలవాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు శ్రీనివాస్, చంద్రమౌళి, హెచ్ ఎం సాయన్న, ఉపాధ్యాయులు రోహిత్, సం జీవ్‌కుమార్,బీట్ ఆఫీసర్ వరుణ్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని జాగి ర్యాల్‌కు చెందిన నూకల మమత భర్త శుక్రవా రం సాయంత్రం ఇంట్లో బల్బ్ ఫిట్టింగ్ చేస్తుం డగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు భర్త మల్లేష్ తెలిపారు. కాగా భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదల సొంతింటి కల సాకారం

### గుర్నూలే నారాయణ

ప్రజాపక్షం / వాంకిడి : ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథ కం పేదల సొంతింటి కలను సాకారం చేసేం దుకు ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గుర్నూలే నారాయ ణ అన్నారు. వాంకిడి మండలం ఖమన గ్రా మానికి చెందిన లోబడే సోని, సాయికుమార్ దంపతుల ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను శనివారం నాయకులు ప్రారంభిం చారు. ఖమన సర్పంచ్ గేడం సునీత, మండల ఉపాధ్యక్షుడు పెంటు, యువజన అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథలైన చిన్నారులకు ఆర్థిక సాయం

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : రోడ్డు ప్రమా దంలో తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు దాత జాడి స్వామి ఆర్థిక సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఇటీవల నస్పూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడిపల్లి గ్రామానికి చెందిన రామటంకి దివ్యవాణి మృతి చెందింది. తల్లిని కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. చిన్నారుల భవిష్యత్తు చదువులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తా నని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో స్పందించి బాసటగా నిలిచిన జాడి స్వామిని గ్రామ ప్రజలు అభినందించారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాపక్షం / పెంచికలపేట్ : గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని బొంబాయిగూడ గ్రామ సర్పంచ్ పొట్టే ఉమా అన్నారు. పెంచికలపేట్ మండలంలోని బొంబాయిగూడ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం ముగింపు సందర్భంగా గర్భిణులు, బాలిం తలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార సరుకులను పంపిణీ చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా




ప్రజాపక్షం/నిజామాబాద్ : మెడికల్ కళాశాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటి యుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య యూనియన్ జిల్లా అధ్య క్షులు పి.సుధాకర్ కోరారు. మెడికల్ కళాశాలలో గతం కంటే ప్రస్తుతం మెడికల్ కళాశాలలో బాలబాలికల వసతి గృహం, కొత్త కోర్సులతో వివిధ డిపార్ట్‌మెంట్‌లో పనులు పెరిగినందున ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులపై పని భారం పెరిగిందని కావున వెంటనే కార్మికులను పెంచ టంతో పాటు సుప్రీం కోర్టు తీర్పుననుసరించి కనీస వేత నాలు పెంచుట, జాతీయ పండగ అర్జిత సెలవులు ఇవ్వా లని జీజీహెచ్, ఎంసీహెచ్ ఆసుపత్రులలో ఓపీ, ఐపి పెరిగి నందున వెంటనే 250 పడకలకు పెంచి సానిటేషన్, పేషం టకేర్, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, బోధన్ జిల్లా ఆస్పత్రి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రులలో కార్మికుల సంఖ్యను పెంచటంతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మాండ్లు, ఫిరోజ్, కవిత, స్వప్న, స్వరూప, వెంకటేష్, వంశీ, సాయి పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌పి 3 గనిలో ప్రమాదం.. కార్మికుడికి గాయం



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పి 3 గని ఉపరితలంపై శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గత ప్రమాదాల చేదు జ్ఞాపకాలు మరవకముందే మరో ఘటన జరగడంతో కార్మికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం మొదటి షిఫ్టులో సపోర్ట్ మెన్ దుర్గం శంకర్ సర్ఫేస్‌లో మిష న్‌తో పైపులు కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కుడిచేతి బొటన వేలు తెగి తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన అధికారులు బాధితుడిని ఆర్‌కె 8 డిస్పెన్సరీకి తరలించారు. సమాచారం అందుకున్న గుర్తింపు సంఘం ఏఐటీయుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా డిస్పెన్సరీకి చేరుకుని బాధితు డిని పరామర్శించారు. అనంతరం క్షతగాత్రుడిని మెరుగైన చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్‌లోని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్య అధికారులతో మాట్లాడి మరింత మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.పిట్ కార్య దర్శి మురళీ చౌదరి, నర్సింగరావు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీలు



ప్రజాపక్షం / జన్నారం : రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీసులు శనివారం విస్తృతంగా వాహన తని ఖీలు నిర్వహించారు. ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో రహదారి గుండా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా వాహనాల ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తదితర అంశా లను పరిశీలించి, నిబంధనలు పాటించని వాహనదారు లకు హెచ్చరికలు జారీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పోలీసులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివా రణ, నేరాల నియంత్రణ కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధ నలు పాటిస్తూ సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని, పోలీ సుల తనిఖీలకు సహకరించాలని సూచించారు.

# కొమురవెల్లి రహదారిపై స్పందన శూన్యం



ప్రజాపక్షం / రెబ్బెన : రెబ్బెన మండలంలోని కొమురవెల్లి ప్రధాన రహదారి దుస్థితిపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారుల్లో స్పందన కరువైందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మొత్తం భారీ గుంతలమయంగా మారి వాహనదారులు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు పంచా యతీరాజ్ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు చేరి చెరు వులను తలపిస్తుండటంతో గుంతల లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షం తగ్గాక రోడ్డంతా బురదమయంగా మారి నడవడా నికే వీల్లేకుండా తయారవుతోంది. పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఏ శాఖ పరిధి అనే సాకులు చెప్పకుండా వెంటనే తాత్కాలికంగా గుంతలను పూడ్చి, శాశ్వత ప్రాతిప దికన బిటి రోడ్డు నిర్మించాలని కొమురవెల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జర గకముందే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని వారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభించింది. బిటెక్, పిజి, డిగ్రీ, ఇంటర్, పదో తరగతి విద్యార్హతలు కలిగిన 1500 మందికి పైగా అభ్యర్థులు హాజరుకాగా, 45 ప్రముఖ కంపె నీల హెచ్ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 300 మంది అభ్యర్థులకు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఆర్థిక సాధికారత వైపు నడిపించేందుకే ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజు ల్లోనూ ప్రతి ఏటా ఇలాంటి ఉపాధి మేళాలు నిర్వహిస్తామ న్నారు. జాబ్ మేళా నిర్వాహకుడు చందర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్ రావు, చిప్పకుర్తి శ్రీనివాస్, శివా గౌడ్, నాయకులు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, ఎల్ముల మల్లయ్య, పుల్ల అశోక్, కుంచాల విజయ్, కుకిడే రాజేశ్వర్, మోతిరాం, రాచర్ల మహేష్, అగ్గిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడూర్‌లో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఆడే గజేందర్



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ శని వారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు కైపల్లి శంకర్‌కు రూ. 22,500, బోలిశెట్టి లక్ష్మణ్ రూ.36,500లకు చె క్కులు అందించడంతో పాటు ఇటీవల మృతి చెందిన రామై రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. నాయ కులు నారాయణసింగ్, బుక రాములు, సిద్దాం పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో ప్లాట్ల విక్రయంపై మోసం కేసు నమోదు



ప్రజాపక్షం/మావల: భూ యజమానిని మోసం చేసి నకిలీ పత్రాలతో ప్లాట్లు విక్ర యించిన పేద్దిరి పోతారెడ్డిపై శనివారం మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమో దైంది. సీఐ ప్రేమ్ కుమార్ తెలిపిన వివ రాల ప్రకారం.. బట్టిసావర్గాం పరిధి లోని 5.23 ఎకరాల భూమికి నకిలీ కాగితాలు సృష్టించి ప్లాట్లుగా అమ్మినట్లు స్నేహ దేశ్‌ముఖ్ ఇచ్చి న ఫిర్యాదు మేరకు సెక్షన్ 420, 467, 468, 471, 506 ఐపిసి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బిఎస్‌సి రాజ్యాధికార సంకల్ప సభను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/నేరడిగొండ: అ క్టోబర్ 9న ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించనున్న బిఎస్పీ బహుజన రాజ్యాధికార సంకల్ప సభ ప్రచార పోస్టర్లను శని వారం నేరడిగొండలో విడుదల చేశారు. బిఎస్పి జిల్లా అ ధ్యక్షుడు రత్నాపురం రమేష్ మాట్లాడుతూ కాన్షీరాం ఆశయ సాధనకు గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, సభకు తరలిరావాలని కోరారు.మోట్టె ప్రదీప్, శ్రీహరి పాల్గొన్నారు.

## పత్తి చేనులో గంజాయి సాగు

### రూ.5.10 లక్షల మొక్కలు సీజ్



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడి గొండ మండలం అరేపల్లి గ్రామ శివారులో పత్తి పంట మధ్యలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న సిడాం గంగారామ్‌ను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తని ఖీలు నిర్వహించి రూ.5.10 లక్షల విలువైన 51 గంజాయి మొక్క లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ సాగుకు పాల్పడితే ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని ఇచోడ సీఐ రమేష్ హెచ్చరించారు.

## బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ జాదవ్‌కు సన్మానం

ప్రజాపక్షం/నిజామాబాద్ : కునేపల్లి మండల పరిధిలోని వీరన్న గుట్ట తండా మాజీ సర్పంచ్ గణేష్ జాదవ్ ఇటీవల బోధన్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా గ్రామప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలు గణేష్ జాదవ్‌కు పూలమాలలు వేసి శాలువలతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు. సర్పంచ్ మల్లేష్, మాజీ సర్పంచ్ లింగం, కిసాన్ తండా సర్పంచ్ విజయ్‌తో పాటు గ్రామపెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభి వృద్ధి, రైతు సంక్షేమం కోసం గణేష్ జాదవ్ సేవలు మరింత విస్తృ తంగా కొనసాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తనను మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న డిజిటల్ సేవలో భాగంగా గొల్లమాడ గ్రామంలో శనివారం లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.గొల్లమాడ గ్రామ రెవెన్యూ పంచాయతీ అధికారి (జిపిఒ) ముత్తన్న చేతుల మీదుగా రేషన్ డీలర్ కవితసంతోష్ గౌడ్ ఈ కార్డులను లబ్ధిదారులకు అందజేశారుపాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, అత్యాధునిక సాంకేతికతతో ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించిందని తెలిపారు. స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సులభంగా మారుతుందని తెలిపారు. కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని,ప్రతినెల కేటాయించిన సమయానికి వచ్చి సరుకులను తీసుకోవాలని కోరారు.కార్డులు అందుకున్న గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.జిపిఒ ముత్తన్న తో పాటు బికెపి వివోపి మోహన్ రెడ్డి, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ

**ప్రజా పక్షం/భైంసా :** ఆర్ఎంపీ,పీఎంపీలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించి,నిబంధనల మేరకు గుర్తింపు కల్పించాలని భైంసా మండల ఆర్ఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు వైద్యపరమైన అవగాహన, సేవల పరిధి, పాటించాల్సిన నిబంధనలపై శిక్షణ అవసరమని వారు పేర్కొన్నారు.అలాగే ఆర్ఎంపీ, పీఎంపీల విధులు, సేవల పరిధిపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, వాటి అమలుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆశమొల్లా మోహన్, మండల నాయకులు పోశెట్టి, శేఖర్,శ్రీనివాస్,సభ్యులు కపిల్, కరీం,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్లతో ఆగిపోయిన 22 ఏళ్ల జీవితం... చివరి ప్రయాణంలో

### ఐక్యత సేవా సమితి అండ!



**ప్రజా పక్షం/భైంసా :** ఏదాదిగా తెలియని వ్యాధితో పోరాడి 22 ఏళ్ల యువతి మృతి చెందింది.ఆసుపత్రుల చుట్టూ తిరిగి చివరకు కన్న కూతురిని కోల్పోయిన కుటుంబానికి, కనీసం అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా డబ్బులు లేక దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది.ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన ఐక్యత సేవా సమితి భైంసాలో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలను పూర్తి చేసి మానవత్వాన్ని చాటుకుంది.చివరి ప్రయాణంలోనూ తోడుగా నిలిచిన ఐక్యత సేవా సమితి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొనగా ఐక్యత సేవా సమితి ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

## జీవోల అమలు ఏదీ?.. సర్కార్ వైఖరిపై ఆర్ఎంపీల సమరభేరి!

### డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపీ,పీఎంపీల సమస్యల పట్ల పాలకులు అనుసరిస్తున్న తీరుపై దిలావర్‌పూర్ మండల ఆర్ఎంపీ/పీఎంపీ అసోసియేషన్ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే శిక్షణనిచ్చి,అధికారికంగా గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొరగా ఉన్న పల్లెల్లో,అర్ధరాత్రి వేళల్లో సైతం ప్రాథమిక చికిత్స అందిస్తూ తమ జీవితాలను పణంగా పెడుతున్నామని స్పష్టం చేశారు. 2009లో జారీ చేసిన జీవో (G.O. No. 1273/429) ప్రకారం శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని నిలదీశారు.ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చొరవను పక్కనపెట్టి, అర్హులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు తక్షణమే శిక్షణనిచ్చి గుర్తింపు ఇవ్వాలని,లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివశరణ్, కార్యదర్శి ధనంజయ్,ఉపాధ్యక్షులు వెంక భూమయ్య,కన్నసాయన్న,రవి,సంయుక్త కార్యదర్శి లు ప్రభాకర్,భీమేష్, సాయినాథ్, సురేందర్ రెడ్డి,సభ్యులు మురళి,సజ్జల్ అలీ,రమణారెడ్డి,అశోక్,మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ముని రామానుజ జీయర్ స్వామివారికి ఘనంగా పాదపూజ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో నటరాజనగర్‌లోని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఆమడ శ్రీధర్ నివాసంలో శనివారం పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ షఠగోప ముని రామానుజ జీయర్ స్వామివారికి పాదపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణల సమక్షంలో ఈ పాదపూజను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దివ్య ఆగమన తీర్థ గోష్ఠి, అనుగ్రహ భాషణం మరియు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సమస్త భక్తజనులు, ఆస్తిక మహాశయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ జీయర్ స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకొని వారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పురోహితులు రామకృష్ణ కన్నన్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ సుధాకర్, బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యన్నగారి భూమయ్య,కౌన్సిలర్ సాధం స్వప్న అరవింద్, నర్సారెడ్డి,శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయం చేయండి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మండలంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయండి అని జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రావణి కి జేఏసీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీలకు జేఏసీ అండగా ఉంటుందని,సహాయం కోసం వచ్చిన వారికి సరైన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ముద్రబోయిన వినేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొజ్జ అశోక్ అధ్యక్షుడు ,సుంకరి సురేష్,ఉపాధ్యక్షుడు జంజూర్ గోవర్ధన్,జిల్లా సెక్రెటరీ లక్కల రజనీకాంత్ ,బేంద్రీ శ్రీనివాస్ ,భీమర్తి ప్రవీణ్ , కొంద్ర సాయందర్ ,బద్ధపురం మోహన్ ,కన్వీనర్ సందీప్ ,దొడ రమణ యాదవ్ ,ముత్యం రత్నయ్య ,జయసి ,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ బోధనపై గణిత ఉపాధ్యాయులకు శిక్షణ

### ఎంఇఒ వాసాల ప్రభాకర్

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా బోధించేందుకు డిజిటల్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి గణిత ఉపాధ్యాయులకు 'ఎ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్' అంశంపై నిర్వహించిన రెండు రోజుల డివిజన్ స్థాయి సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ప్లానింగ్ కోఆర్డినేటర్ అబిద్ అలీ, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, చీఫ్ మానిటరింగ్ అధికారి కొయ్యాడ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ విన్నా ఫ్లోరీ, రిసోర్స్ పర్సన్లు కాసం సంతోష్, బైరాం శ్యామ్ సుందర్, వింకరె ప్రశాంత్, గాడె ఉమారాణి పాల్గొన్నారు.




## జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయవద్దు

### డాక్టర్ శ్రావ్య

**ప్రజాపక్షం / జైపూర్ :** జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తను లేదా ఎఎన్ఎంను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని కుందారం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య సూచించారు. జైపూర్ మండలం పొనూర్ గ్రామంలో సర్పంచ్ వేముల సుధ తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత జ్వర వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లాలో జ్వరాల నియంత్రణ కోసం అక్టోబర్ నెలలో ప్రతిరోజూ ఒక్కో గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా పొనూర్ గ్రామంలో ఇంటింటా జ్వర సర్వే చేపట్టారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.సిహెచ్‌ఓ నాందేవ్, హెచ్ఈఓ అల్లాడి శ్రీనివాస్, ఎఎన్ఎం రాణి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పొనూర్ ఆశా కార్యకర్త రాజమణి, శివ్వారం ఆశా జ్యోతి, వేలాల ఆశా రాజిత, బిఆర్ఎస్ నాయకుడు జగన్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థిని శ్రీలతకు కోనేరు కోనప్ప నివాళి

**ప్రజాపక్షం / కౌటాల :** ముత్తంపేట్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని శ్రీలత అకాల మరణం చెందడంతో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గ్రామానికి చేరుకుని ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీలత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనంతరం ఆయన శ్రీలత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కూతురిని కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అదే శ్రీనివాస్, అదే వసంత్ రావు, డోంగ్రి మోరేశ్వర్, ధోనీ అంజయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో పోలీసుల తనిఖీల పర్వం

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా బెల్లంపల్లి పట్టణంలో పోలీసులు శనివారం ఆకస్మిక నాకాబందీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముమ్మరంగా తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో వన్ టౌన్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా షేక్ జమీల్

### ఘనంగా సన్మానించిన నాయకులు

**ప్రజాపక్షం / జైనూర్ :** ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా షేక్ జమీల్ సర్ ఎన్నికైన సందర్భంగా ఎంపిటిసి అజ్జు లాలా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సజ్జాద్, మౌలానా దస్తగీర్ సాహెబ్, షఫీక్, తౌఫీక్, ఇక్బాల్ సర్, కిరణ్, మజర్, అజీమ్, సద్దాం, మజీద్, ఈసబ్ భాయ్, జానీ, అజ్జు లాలా ఎంపిటిసి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

### ఎసిపి వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం / జైపూర్ :** రోడ్డు భద్రత దృష్ట్యా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో జైపూర్ పరిధిలో శనివారం నాకాబందీ నిర్వహించారు. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 55 ఈచలాన్లు విధించడంతో పాటు రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ఐదు వాహనాలను గుర్తించి, అక్కడికక్కడే నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వెంకటేశ్వర్లు, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడవి పంది దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం / కౌటాల :** పొలం నుంచి ఇంటికి తిరిగి వస్తున్న రైతుపై అడవి పంది ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కౌటాల మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామానికి చెందిన రైతు హాల్కే సజన్ శనివారం ఉదయం తన పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అడవి పంది దాడిలో సజన్ కాలికి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రజా లైఫ్‌కేర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో అడవి పందుల సంచారం పెరిగిపోవడంతో రైతులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కెసిఆర్ మళ్లీ సిఎం కావాలి

### మంథని యువకుల పాదయాత్రకు ముత్తారం

**ప్రజాపక్షం/ముత్తారం :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని,అలాగే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తిరిగి ఎమ్మెల్యేగా గెలవాలని కాంక్షిస్తూ మంథని నియోజకవర్గ యువకులు చేపట్టిన పాదయాత్ర శనివారం నాటికి విజయవంతంగా ఆరవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా గజ్వేల్ పరిధిలో కొనసాగుతున్న పాదయాత్రకు ముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం తరలివెళ్లి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.పాదయాత్రలో ఉన్న మంథని యువకులకు ముత్తారం మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు తదితరులు శాలువాలతో ఘనంగా సత్కరించి సంఘీభావం తెలియజేశారు.మంథని నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే పుట్ట మధుకర్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని, ఆయనతోనే ఈ ప్రాంత ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఖచ్చితంగా మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని వారు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పాదయాత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ ఆధ్వర్యంలో కాట్నపల్లి రైతు వేదికలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రతి ఒక్కరూ ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో పాటు తమ హక్కులను కాపాడుకోగలుగుతారని ఆయన తెలిపారు.సమాజంలోని పేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించాలనే ఉద్దేశంతోన్యాయసేవాధికార సంస్థలు పనిచేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివాదాలు తలెత్తినప్పుడు చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని, న్యాయస్థానాలు అందరికీ సమానమైన న్యాయం అందించడానికి కట్టుబడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు రక్షణ కోసం చట్టాలు, వ్యవసాయ శాఖ పథకాలు ఉన్నాయని వాటిని గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్, కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నార మనోహర్, న్యాయవాదులు పెగడ శ్యామ్ సుందర్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, ఆకారపు రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.ఉపసర్పంచ్ దాసరి రాయమల్లు,మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, ఏఈఓలు రాజు,ప్రశాంత్, అనుష, పద్మ, రవితేజ,ఆనందరావుతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొల్లపల్లి సెక్టార్ పరిధిలో సెక్టార్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు,కిశోర బాలికలు అనీమియా (రక్త హీనత) బారిన పడకుండా ఉండాలంటే విధిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద న్యూట్రి గార్డెన్ (పోషకాల తోట) ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు . అనంతరం అంగన్ వాడీ సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని,దీని నివారణకు తాజా ఆకుకూరలు, పాలు, పండ్లు, మొలకెత్తిన గింజలు, మిల్లెట్స్ (చిరు ధాన్యాలు) వంటి సమతుల ఆహారాన్ని రోజువారీగా తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఆకట్టుకున్న శ్రీమంతాలు, అన్నప్రాసనలు:పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు,చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,గ్రామ సెక్రెటరీ మధు, ఉప సర్పంచ్ బుచ్చి రెడ్డి, ఏఎన్ఎం రజిత,అంగన్‌వాడీ టీచర్లు హరిప్రియ, ఉమా, అనంతలక్ష్మి ,పద్మ,విజయ,జమున,అలాగే పెద్ద సంఖ్యలో గర్భిణీలు,బాలింతలు,ప్రీస్కూల్ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీమంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబాలను శనివారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.ఆధ్యాత్మిక ప్రవచన కర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాతృమూర్తి ఇటీవల పరమపదించగా మాజీమంత్రి ఈశ్వర్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.స్థానిక కాశెట్టివాడకు చెందిన కాశెట్టి శ్రీనివాస్ ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అదేవిధంగా గంపలవాడకు చెందిన దుంపటి కలవ్వ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. అంతకుముందు పట్టణానికి చెందిన చుక్క శంకర్,చుక్క రాజన్నలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి ఈశ్వర్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యం చెప్పారు.మాజీమంత్రి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అయ్యోరి రాజేష్,బండారి రంజిత్,మల్లేశం,శేఖర్,ఎల్లా గౌడ్,అసిఫ్,మహిపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## చిలువేరి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ భోగ శ్రావణి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బిజెపి గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిలువేరి సత్యం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం పట్ల బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలోని సత్యం స్వగృహానికి ఆమె వెళ్లారు. అనంతరం చిలువేరి సత్యం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను కలిసి, ఓదార్చి, పార్టీ పరంగా , వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సత్యం పార్టీ బలోపేతానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భోగ శ్రావణి వెంట బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కసెట్టి తిరుపతి, జగిత్యాల పట్టణ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, గొల్లపల్లి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుంటుకుల జగదీష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,మండల కార్యదర్శి నాగరాజు,సయని రాజకుమార్,లక్ష్మీ పతి,నరేష్,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీని నిర్మూలించి కార్మిక భద్రత కల్పించాలి

### కోమటి చంద్రశేఖర్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** శ్రమ దోపిడీని నిర్మూలించాలని, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టి కార్మికులకు గణనీయమైన వేతనాలు పెంచాలని,ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు కార్మికులకు భద్రత కల్పించాలని సిఐటియు జగిత్యాల జిల్లా కార్యదర్శి కోమటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ 81వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ప్రజల అభివృద్ధికి అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించాలని, యుద్ధం వద్దు–శాంతి కావాలని, నిరుద్యోగ భృతి, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోమటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక సంఘాలు,కార్మికులు అక్టోబర్ 3న అంతర్జాతీయ పోరాట దినంగా పాటిస్తూ తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిస్తున్నారని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పురోగతి ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను గణనీయంగా పెంచాలని,హక్కులతో కూడిన స్థిరమైన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికులపై పెరుగుతున్న పని భారం, పని గంటల కారణంగా వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. వారానికి 35 గంటలు, రోజుకు 7 గంటల పని దినంగా ఉండాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో నాణ్యమైన పరిస్థితులతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల అవసరాలు తీరే ఆర్థిక వ్యవస్థ కోసం, సంపదను సృష్టించే కార్మిక వర్గానికి దాని ఫలితాలు దక్కేలా భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని కోమటి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వెల్మలపల్లి వెంకటాచారి,నాయకులు నల్ల రాజిరెడ్డి,ఎగ్గెపు అంజిరెడ్డి,ఎండి. అదిల్,తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో బొడ్డెమ్మ వేడుకలు



**ప్రజాపక్షం / గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రంలోని 9వ వార్డులో బుర్ర అరుణ ఇంటి వద్ద బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. పిల్లలు, పెద్దలు మహిళలంతా కలిసి బొడ్డెమ్మ వేడుకలను పాటలు పాడుతూ కోలాటం నృత్యాలు చేస్తూ తమ తమ ఆనందాన్ని పంచుకున్నారు. బొడ్డెమ్మ గ్రామంలోని ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉంచాలని వారు వేడుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం / చొప్పదండి :** పట్టణానికి చెందిన బోడిగె మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా స్థానిక వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డి శనివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గుర్రం చిన్న ఎల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కౌన్సిలర్‌కు ఈ సందర్భంగా మల్లమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మైతాపూర్‌లో పోషణ మాస వేడుక

**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో అంగన్వాడి 2 వ సెంటర్లో శనివారం రోజున పోషణ మాస వేడుక నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని,పోషకాహార విలువల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, గ్రామ కార్యదర్శి మహేష్,జిపిఓ శ్రీనివాస్,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్స్ మమత, పద్మలత, శాంత,స్రవంతి ఆయా రోజా ఆశ వర్కర్స గంగానర్సు,శంకరమ్మ,మమత,తులసి,గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రజాప్రతినిధులకు కళాకారుల వినతి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** లలిత కళా సమితి స్థల సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ కళాసమితి ప్రతినిధులు దివంగత ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించారు.మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతిదేవి (జ్యోతక్క), కొమిరెడ్డి రాములు చిత్రపటాలకు,మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తుమ్మల వెంకట రమణారెడ్డి (దాము), మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహాలకు వినతి పత్రాలు అందించారు.దివంగత ప్రజాప్రతినిధులు చూపిన ధైర్యం,నిజాయితీ, సామాజిక స్పృహ నేటి ప్రజాప్రతినిధులు, అధికారుల్లోనూ కలగాలని కోరారు. కళాసమితి స్థల సమస్యను పరిష్కరించి,ఆక్రమణ ప్రయత్నాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాసమితి అధ్యక్షుడు గోధూరు మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, డి.ఎల్.ఎన్. వర్మ, అనిల్ మాస్టర్, భూషణ్,దశరథం,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రణభేరి సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునప్రారంభిస్తామని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు రైతులను మోసం చేసిందని,నేటి వరకు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ముందడుగు వేయకపోవడంతో ఇందూర్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ నేతృత్వంలో ఫ్యాక్టరీ ముందర ఈనెల 6న చేపట్టిన బిజెపి రణభేరి సభను బిజెపి కార్యకర్తలు రైతులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావుఅన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశ ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వమైనా బతికి బట్ట కట్టలేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని, బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు ఏర్ర లక్ష్మి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి వాకిటి తిరుపతి రెడ్డి,నాయకులు నర్సారెడ్డి,ముత్యాల గంగారాజం, భూక్య శేఖర్, కాంతయ్య,సత్తమ్మ, తదితరులు ఉన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ రద్దు దీక్షకు సంఘీభావం



ప్రజాపక్షం / జన్నారం : కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భూమా చారి చేపట్టిన దీక్ష శనివారం నాటికి 42వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో నిర్విరామంగా కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఏనుగు సుభాష్ రెడ్డి సందర్శించి ఆయన పోరాటానికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ రద్దు కోసం చేపట్టిన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## కవ్వాల్‌లో శాతవాహన విద్యార్థుల ప్రకృతి నడక

ప్రజాపక్షం / జన్నారం : వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా శాతవాహన విశ్వవిద్యాలయానికి చెందిన ఎంఎస్‌సి విద్యార్థులు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో శనివారం ప్రకృతి నడక చేపట్టారు. జన్నారం డివిజన్ ఇందన్‌పల్లి రేంజ్ బర్నతపేట్ సెక్షన్‌లోని నర్లాపూర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయానికి చెందిన 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులు గేట్ నంబరు 5 నుంచి నర్లాపూర్ మైసమ్మ కుంట వరకు నడిచారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని విభిన్న భూభాగాలు, వృక్ష జాతులు, సహజ సంపదను పరిశీలించారు. వన్యప్రాణుల పాదముద్రలు, విసర్జితాల ఆధారంగా వాటి సంచారం, ఆవాస పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి రామ్మోహన్, ఇన్చార్జి రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలి, సెక్షన్ అధికారి హనుమంత రావు, బీట్ అధికారులు పోచయ్య, సయ్యద్ తన్వీర్ పాషా, భాస్కర్, టిఏ మహేష్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## రబీలో తక్కువ నీటి వినియోగ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : కమాన్‌పూర్ మండలంలో నేడు ఆయిల్‌పామ్ తోటలను సందర్శించిన జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ రైతులతో మాట్లాడి ఎల్ నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు మరియు రబీ పంటల ఎంపికపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం వరి కోతల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో, భవిష్యత్ వర్షపాతంపై ఆధారపడి రబీలో అధిక నీటి అవసరమయ్యే వరి సాగు చేపట్టడం రైతులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సముద్రంలో ఏర్పడే వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని మాత్రమే ఆధారంగా చేసుకుని రబీ పంటల ప్రణాళిక చేసుకోవద్దని సూచించారు.తాగు నీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండటంతో రబీ కాలంలో సాగునీటి సరఫరాపై పరిమితులు ఏర్పడే అవకాశం ఉందని,ఫలితంగా బోర్లు, బావుల్లో నీటి లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు అధిక నీటి అవసరమయ్యే వరికి బదులుగా కూరగాయలు, ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు మరియు నూనెగింజల వంటి తక్కువ నీటి వినియోగ పంటలను ప్రాధాన్యతతో సాగు చేయాలని సూచించారు.ఆయిల్‌పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలను డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల విధానాల ద్వారా సాగు చేయడం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవచ్చని తెలిపారు.ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీమతి జ్యోతి,నవీన్ ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను అడ్డంగా నరికేస్తున్నారు

ప్రజాపక్షం /మల్లాపూర్ : అడవుల్లో అత్యంత విలువగల అటవీ సంపదలో పెరిగిన చెట్లను నరికివేస్తూ అడ్డంగా నరికివేస్తూ అక్రమ కార్యక్రమాలకు పాల్పడుతున్న అటవీ సంపదను కాపాడడంలో ఫారెస్ట్ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. రాయికల్ రేంజ్ పరిధిలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా కలపను నిల్వ ఉంచారని విశ్వసనీయ సమాచారంతో మల్లాపూర్ సెక్షన్ పరిధిలోని అధికారులు తనిఖీలు చేపట్టగా 20 కలప దుంగలను పట్టుకున్నట్లు శనివారం తెలిపారు. స్వాధీనం చేసుకున్న వీటి విలువ సుమారు 35 వేల రూపాయల వరకు ఉంటుందని అక్రమాలకు పాల్పడిన నిందితులను గుర్తించి అటవీ శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకునేలా దర్యాప్తు చేస్తున్నామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారాం తెలిపారు.మీరు వెంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సత్తార్ ఇలియాస్ ఉన్నారు.



## స్వగ్రామం చేరిన మృతదేహం

ప్రజాపక్షం /మల్లాపూర్ : పొట్టకూటి కోసం గల్ఫ్ దేశమైన ఖతార్ దేశం వెళ్లి మృత్యువాత పడిన నడికుడ గ్రామానికి చెందిన తలారి ముత్తన్న మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరింది.ఈనెల 26వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ గురై ముత్తన్న ఆస్పత్రిలో మృతిచెందగా మృతదేహం ఇంటికి చేరడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకోగా కుటుంబీకులు రోధించిన తీరు స్థానికులను కన్నీటి పర్యాంతం చేసింది.

## ఆర్థిక సాయం అందజేత

## మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు

ప్రజా పక్షం /ఖానాపూర్ : మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఎస్‌ఎస్‌సీ 2000 బ్యాచ్ సభ్యులు.ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన గిర్థవారి వెంకటరమణ తల్లి గంగుబాయి గత వారం మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ మిత్రుడికి ఆర్థికంగా అండగా నిలవాలని బ్యాచ్ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు రూ.30 వేల ఆర్థిక సాయాన్ని సేకరించి మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో జన్నారపు శంకర్, వేల్పుల నవీన్, సట్ల శశిధర్,లక్ష్మణ్,నరేష్, సబ్బని రాజశేఖర్,బత్తాన్ శేఖర్,జోగు రాజేశ్వర్,దూడ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మాజీ మేయర్‌కు అభినందనలు!



ప్రజాపక్షం/రామగుండం : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా తన పదవి కాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామగుండం తొలి మాజీ మేయర్ కొంకటి లక్ష్మీ నారాయణను అభినందిస్తూ రామగుండం మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రియ మిత్రులు పూల బోకే, శాలువాతో ఘనంగా ఆయనను సన్మానించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్నూరి సతీష్ మాట్లాడుతూ, కమిషన్ సభ్యుడిగా పలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు న్యాయం చేశారని కొంకటిని అభినందించారు. హైదరాబాద్‌లోని వివిధ పక్షాల నాయకులు రఫీ భాయ్, మేడిపల్లి శ్యాంసుందర్, వేణుగోపాల్ రావు, భాను ప్రకాష్, కేకే స్వామి, సంతోష్‌రెడ్డి, వివేక్‌లు పాల్గొన్నారు.

## సాయి సేవా సమితిలో.. అనఘాష్టమి వ్రతం



ప్రజాపక్షం/రామగుండం : రామగుండం నగరపాలక ఎన్‌టిపిసి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం మహా హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణి చేశారు. సాయి సేవా సమితి సభ్యులు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నెలకంటి రాముకు శుభాకాంక్షలు



ప్రజాపక్షం/అంతర్గాం : రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి ఛైర్మన్‌గా రామగుండం నగరపాలక 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము నియామకమయ్యారు. శనివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం విలేజ్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని సీతానగర్‌లోని కార్పొరేటర్ ఇంటికి వెళ్లి రామును శాలువాతో ఘనంగా సత్కరించారు. జాగటి విష్ణువర్ధన్, కొత్త సందీప్, గొడిశాల శ్రావణ్, వేముల శ్రీమాన్, తగురం రాజేందర్‌లు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# రెండో రోజూ ఆకట్టుకున్న ‘రాష్ట్రస్థాయి కబడ్డీ’ పోటీలు

### కూతలతో మారుమోగుతున్న మైదానం: వేములవాడలో రసవత్తరంగా కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు!

ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు శనివారం ఉత్కంఠభరితంగా సాగాయి. వివిధ జిల్లాల నుంచి హాజరైన బాలురు, బాలికల జట్లు పక్కా వ్యూహాలతో తలపడటంతో ప్రతీ మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. పోటీలను తిలకించేందుకు ప్రేక్షకులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చారు. క్రీడాకారుల సవాలు కూతలు, ప్రేక్షకుల ఈలలు, కేరింతలతో మైదాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు ఉత్సాహంగా జట్లను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



**ముఖ్య మ్యాచ్‌ల వివరాలు – పాయింట్ల స్కోర్ ఇవే:**

**బాలికల విభాగం:**

**కొత్తగూడెం అద్భుత విజయం:** జగిత్యాలపై కొత్తగూడెం జట్టు 59–08 పాయింట్ల తేడాతో ఆధిపత్యం ప్రదర్శించింది.

**సూర్యాపేట జోరు:** సిరిసిల్ల జట్టుపై 63–30 పాయింట్లతో సూర్యాపేట విజయం సాధించింది.

**నిజామాబాద్ ఘన విజయం:** పెద్దపల్లి జట్టుపై 56–05 పాయింట్ల భారీ తేడాతో నిజామాబాద్ జయకేతనం ఎగురవేసింది.

**రంగారెడ్డి గెలుపు:** మెదక్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి 57–28 పాయింట్లతో విజయం సాధించింది.

**నల్గొండ:** ములుగుపై 40–22 పాయింట్లతో గెలుపొందింది.

**మహబూబాబాద్:** సంగారెడ్డిపై 57–14 పాయింట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది.

**కామారెడ్డి:** హన్మకొండపై 52–12 పాయింట్లతో ఘన విజయాన్ని సాధించింది.

**బాలుర విభాగం:**

**హైదరాబాద్–1 ప్రభంజనం:** మహబూబాబాద్ జట్టుపై హైదరాబాద్–1 జట్టు 70–24 పాయింట్ల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది.

**నల్గొండ విజయం:** మెదక్ జట్టుపై 53–11 పాయింట్ల ఆధిక్యంతో నల్గొండ జయకేతనం ఎగురవేసింది.

**వనపర్తి జోరు:** ఆసిఫాబాద్‌పై 56–20 పాయింట్ల తేడాతో వనపర్తి గెలుపొందింది.

**గద్వాల్ ఘనవిజయం:** వరంగల్‌పై 54–24 పాయింట్లతో గద్వాల్ జట్టు విజయం సాధించింది.

**సూర్యాపేట విజయం:** సిరిసిల్ల జట్టుపై 48–15 పాయింట్లతో విజయం సాధించింది.



## వైద్య చికిత్సకు ‘తంజీమ్’ చేయూత!

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక 12వ డివిజన్ విఠల్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్లా పక్షవాతంతో బాధపడ్తూ వైద్య చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడ్తున్నాడు. స్థానికుడైన రఫీక్ ఈ విషయాన్ని తెలుపడంతో రామగుండం పట్టణంలోని ముస్లిం ఫ్రెండ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తంజీమ్ బాధ్యులు సాయం చేసేందుకు ముందుకువచ్చారు. శనివారం అబ్దుల్లా ఇంటికి వెళ్లి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని కార్పొరేటర్ షేక్ బాబుమియా, మహమ్మద్ వహీద్‌ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తంజీమ్ అధ్యక్షులు మహమ్మద్ హఫీజుద్దీన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ పాషా, జాయింట్ సెక్రటరీ జావిద్ ఖురేషి, సభ్యులు జునైద్ రెహ్మాన్, వహీద్‌ఖాన్, యాకూబ్, ఆరీఫ్‌లు పాల్గొన్నారు.